Publication: Eenadu
Date: 22-May-22

ఈనాడు
epaper.eenadu.net




ప్రేక్షకులకు అభివాదం చేస్తున్న శశి థరూర్



సిద్ధార్థ బెండి, రోహిత్ శామ్యూల్ సంగీత కార్యక్రమం

# సాహిత్యంతోనే సమాజంలో మార్పు

**బెంగళూరు (గ్రామీణం):** భారతీయ విద్యా వ్యవస్థలో పెను మార్పులకు సాహిత్య ఉత్సవాలు సహకరిస్తాయని కేంద్ర మాజీ మంత్రి, లోక్‌సభ సభ్యుడు శశిథరూర్ పేర్కొన్నారు. హొసూరు రోడ్డులోని అలయెన్స్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన సాహిత్య ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉద్యాననగరిలో కొన్నేళ్లుగా నిర్వహిస్తున్న సాహిత్య ఉత్సవాల్లో క్రమం తప్పకుండా పాల్గొంటున్నానని గుర్తు చేసుకున్నారు. ఇటీవల పుస్తక పఠనానికి ఆసక్తి చూపిస్తున్న పాఠకుల సంఖ్య గణనీయంగా పెరగడం హర్షణీయమని అన్నారు. రచయితలు, ప్రచురణకర్తలు, మేధావులు, సాహిత్య అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. స్టాండ్ అప్ కామెడీ, ప్రత్యక్ష సంగీత కార్యక్రమాలు, బృంద చర్చలు, రచయితల ముఖాముఖీ చర్చలు కొనసాగాయి. గాయని ఉషా ఉతుప్, రచయితలు రవి, విక్రం సంపత్, ప్రీతి శెణై తదితరులు కార్యక్రమంలో వివిధాంశాలపై మాట్లాడారు.



ప్రసంగిస్తున్న గాయని ఉషా ఉతుప్

Date : 22/05/2022 EditionName : ANDHRA PRADESH( KARNATAKA ) PageNo : 02